విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

జాతీయ విపత్తుగా పరిగణించాలి

-నష్టపరిహారం ఎకరాకు రూ.40 వేలు ఇవ్వాలి
-రైతు కంట కన్నీరు రాష్ట్రానికి అరిష్టం
-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

విశాలాంధ్ర-ఘంటశాల : మండల పరిధిలోని శ్రీకాకుళంలో నీట మునిగిన పంటపొలాలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పరిశీలించి ఎంతో ఆవేదన చెందారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మిచౌంగ్ తుఫానుతో 26 జిల్లాల్లోని రైతుల అల్లాడిపోతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం ఎంతో బాధిస్తోందన్నారు. ఈ తుఫానుతో జరిగిన పంట నష్టాన్ని జాతీయ విపత్తుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణించాలన్నారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం అందించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బ్యాంకుల్లో తీసుకున్న క్రాప్టన్లు నూరు శాతం రద్దు చేసి విత్తనాలు పూర్తి రాయితీపై ఇవ్వాలన్నారు. 970 కి.మీ మేర తీరప్రాంత రైతాంగం మొత్తం అతలాకుతలం అవుతుంటే ముఖ్యమంత్రి మాత్రం తాడేపల్లి ప్యాలెస్‌లో నీరో చక్రవర్తిలా కూర్చోవటం అతని చేతకానితనానికి విదర్శనమన్నారు. ఈ విపత్తుని అడ్డం పెట్టుకుని మేము రాజకీయం చేయటం లేదనీ, రైతుకు న్యాయం జరిగేంత వరకు రైతుల తరుపున టీడీపీ, జనసేనతో కలసి రైతులకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని, రైతు కంట కన్నీరు రాష్ట్రానికి అరిష్టం అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవటంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. అలాగే పంట ఇన్సూరెన్స్ కూడా రైతులకు అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఆయనతోపాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి జె.జమలయ్య, సీపీఐ కౌన్సిల్ సభ్యులు నార్ల వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, జిల్లా సహాయక కార్యదర్శి, అవనిగడ్డ నియోజకవర్గ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.మురళీకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వేమూరి రత్నగిరిరావు, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు గుత్తికొండ రామారావు (రాము), గోగినేనిపాలెం యూనిట్ అధ్యక్షులు కొడాలి నాగమల్లి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుంపటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు చేనేత మాజీ అధ్యక్షులు కోదాటి నాగయ్య, పెనుముత్స ప్రభాకర్, సీపీఐ కార్యవర్గ సభ్యులు కోడి రాధాకృష్ణ, రాజారత్నం, మాలెంపాటి కోటేశ్వరరావు, శ్రీకాకుళం ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

విశాలాంధ్ర-పెనమలూరు : పంట చేతికందే సమయంలో అకాల తుఫానుకు సర్వం నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని చోడవరం పరిసర గ్రామాల్లో పర్యటించిన నాయకులు పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. పంట పొలాల్లో కలియతిరిగి నష్టతీవ్రతను అంచనా వేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ తుఫాను జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాలనా పగ్గాలను చేపట్టిన నాయకులు దేశానికి తిండి పెట్టే రైతులను మరచిపోయారన్నారు. ప్రతి ఏడు ప్రతిసారి రైతు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను నష్టపోతున్నా వేనుతిరగక కష్టపడుతూనే తిరిగి పంటలను రైతులు వేస్తున్నారన్నారు. ఏ ఏటికి ఆ ఏడు అభివృద్ధి చెందుతున్న దేశంగా భారతదేశం ఎదిగిందని జబ్బలు సరుస్తున్న పాలకులు ప్రజలకు అవసరమైన ఆహారాన్ని పండించడంలో సతికిలబడుతున్నారన్నారు. ఆ బాధ్యతాయుతమైన భారాన్ని నెత్తిన ఎత్తుకున్నా రైతు ఆధునిక ప్రపంచంలోను అష్ట కష్టాలు పడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చేపడుతున్న కంటి తుడుపు చర్యలు రైతును ఆదుకోలేవన్నారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే రైతుల సమస్యల పట్ల సానుకూలంగా చర్చించి శాశ్వత పరిష్కారాలను చూపాలని పంట పొలాల రహదారులను, డొంక రోడ్లను అభివృద్ధి చేయాలని, పండిన పంటను నిల్వ ఉంచేందుకు గోడౌన్లు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని, మురుగునీరు, పంట నీరు పారెందుకు అనువైన కాలువలను, బోధులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాలకులు రైతు కష్టాలను గుర్తించకపోతే తిండి గింజలు దొరకని ప్రపంచంగా ఈ పాలకులు తీర్చిదిద్దినట్లు అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జమలయ్య, సీపీఐ కౌన్సిల్ సభ్యులు నార్ల వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి టి తాతయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళి, నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరసింహారావు, చోడవరం గ్రామ కార్యదర్శి లింగాల నాగేశ్వరరావు, వి బాలస్వామి పెద్ద సంఖ్యలో రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టు పురుగుల రైతుల వేడుకోలు

విశాలాంధ్ర-చల్లపల్లి : పట్టుపురుగుల రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని వెలివోలుకు చెందిన రైతులు పెనుమత్స ప్రభాకర్‌రావు, రాజారత్నంలు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. మిశాంగ్ తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించేందుకు కృష్ణాజిల్లా చల్లపల్లి విచ్చేసిన రామకృష్ణను చల్లపల్లిలోని సెంటర్ రాజేశ్వరరావు వికాస కేంద్రంలో కలిసి తమ సమస్యను విన్నవించారు. వెలివోలు గ్రామానికి చెందిన 80 మంది రైతులు గత 30 సంవత్సరాల నుండి మల్బరీసాగు చేస్తున్నామని, దానికోసం పట్టుపురుగుల షెడ్లు ఏర్పాటు చేసి పంటను చూస్తున్నట్లు రామకృష్ణకు తెలిపారు. మలబారీ రైతుకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అందడం లేదని, . పట్టు గుడ్లను కూడా నాసిరకం అందిస్తున్నారని దాంతో పంట దిగుబడి రావడం లేదని వివరించారు. ఈ విషయమై అనేకసార్లు అధికారులకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కేజీ పట్టు గూళ్ళకు రూ. 50 ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చే వారిని, సున్నం, బ్లీచింగ్ సబ్సిడీపై అందించే వారనికి ని తెలిపారు. ఈ ప్రభుత్వంలో అవేమీ రావడం లేదని మల్బరీ రైతులకు న్యాయం జరిగే విధంగా పోరాటం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జమలయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, నార్ల వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు మల్లుపెద్ది రత్నకుమారి, కంఠం నేని జోత్స్నదేవి తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న వరద ఉధృతి

విశాలాంధ్ర-అవనిగడ్డ : కృష్ణానదికి వరద ఉధృతి 24 గంటలుగా క్రమేపి పెరుగుతుంది. మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ప్రకాశం బ్యారేజి ఎగువ ప్రాంతం నుండి వరద నీరు తరలిరావడంతో కృష్ణా బ్యారేజి గేట్‌లను ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఈ వరద నీటితో పులిగడ్డ ఆక్విడేట్ వద్ద ఉధృతి పెరుగుతుంది. మరో 24 గంటల పాటు వరద ఉధృతి కొనసాగుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

తక్షణమే చేనేత కార్మికులను ఆదుకోండి

విశాలాంధ్ర-పెడన : ఇటీవల విజృంభించిన మిచాంగ్ తుఫాను కారణంగా గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బందారు ఆనంద్ ప్రసాద్ కోరారు ఈ మేరకు పలువురు చేనేత నాయకులతో కలసి గురువారం కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబు కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ తుఫాను కారణంగా విపరీతంగా కురిసిన వర్షాలు మరియు పెనుగాలుల వలన రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో ఉన్న చేనేత కార్మికులతో పాటు కృష్ణా జిల్లా లో పెడన నియోజకవర్గం తో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న చేనేత కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మగ్గం గుంటలోకి నీరు చేరి ఇల్లు దెబ్బతిని మగ్గం పై ఉన్న నూలు, మగ్గం సామాగ్రి, ఇంట్లో ఉన్న ముడి సరుకులు భారీ వర్షాల కారణంగా తడిసి పాడైపోయినందున అనేక చేనేత కుటుంబాలు పూర్తిగాను కొన్ని కుటుంబాలు పాక్షికంగాను నష్టపోయారని అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో చేనేత కుటుంబాలకు జరిగిన నష్టం పై తక్షణం స్పందించి నష్టపోయిన ప్రతి చేనేత కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం, 10 కేజీల బియ్యం, ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించు ఆదుకోవాలని ఆయన కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పిచ్చుక పణి కుమార్, ప్రధాన కార్యదర్శి ఆకురాతి జనార్ధన రావు,కాలేపు సూరిబాబు, బొడ్డు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ఓటరు నమోదు

విశాలాంధ్ర-మచిలీపట్నం: ఈనెల 9వ తేదీతో ఓటరు నమోదు కార్యక్రమం ముగుస్తున్నందున అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈనెల 2, 3వ తేదీలలో ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పుల కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను నిర్వహించామన్నారు. తద్వారా కొత్తగా ఓటరు నమోదు, తొలగింపులు, చేర్పులు మార్పుల కోసం 7 నియోజకవర్గాల నుండి 6, 7, 8 ఫారాలు మొత్తం 7102 దరఖాస్తులు అందాయన్నారు. అందులో అత్యధికంగా మచిలీపట్నం నియోజకవర్గం నుండి 1916, గుడివాడ నియోజకవర్గం నుండి 1012 దరఖాస్తులు అందాయన్నారు. పామర్రు నుండి 966, పెనమలూరు నుండి 897 గన్నవరం నుండి 896, పెడన నుండి 762, అవనిగడ్డ నుండి 653 దరఖాస్తులు అందాయన్నారు. ఓటరు నమోదు కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 9 వ తేదీతో (శనివారం) ముగుస్తుందని, ఆ లోగా ఎవరైనా అర్హులైన వారు వుంటే వెంటనే దరఖాస్తు చేసుకునేలా తెలియజేయాలని కోరారు. ఈనెల 9వ తేదీ వరకు వచ్చిన దరఖాస్తులను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిశీలన జరిపి ఈనెల 26వ తేదీలోగా పరిష్కరిస్తామన్నారు. వచ్చే ఏడాది జనవరి నెల 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈనెల 9వ తేదీ నుండి జనవరి 5వ తేదీ ఓటరు నమోదుకు వీలుండదని, ఎన్నికల వెబ్సైటు మరలా జనవరి ఆరవ తేదీ నుండి ఎన్నికల సంఘం వెబ్సైటు తెరుచుకుంటుందని అప్పటినుండి మరల దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఓకే ఇంటి నంబర్లో 10కి మించి ఉన్న ఓటర్లకు సంబంధించి గానీ, సున్నా ఇంటి నెంబరు ఓటర్లకు సంబంధించి గాని బూతు స్థాయి అధికారులు పరిశీలన జరిపే సమయంలో రాజకీయ పార్టీల తరపున బూతు స్థాయి ఏజెంట్లను పంపించి అన్ని విధాల సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెద్దిరోజా, వైఎస్ఆర్సిపి, టిడిపి, ఐ ఎన్ సి, బి ఎస్ పి, సిపిఐ ఎం, బిజెపి ప్రతినిధులు షేక్ సిలార్ దాదా, బి ఎంవి దాస్, దిలీప్ కుమార్, ఎస్ బాలాజీ, కొడాలి శర్మ, బి.వి.గజేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్, డిటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రోల్డ్ గోల్డ్ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : తుఫాన్‌కు నష్టపోయిన రోల్డ్‌గోల్డ్ కార్మికులను ఆదుకోవాలని ఏఐటీయూసీ మచిలీపట్నం ఏరియా నాయకులు టి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోల్డ్ గోల్డ్ కార్మికుల సమావేశం నిర్వహించారు. అనంతరం స్థానిక రాజుపేట హరిజనవాడలో రోడ్డుగోల్డ్ పరిశ్రమలను సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపానుతో కురిసిన భారీ వర్షాలకు గాలులకు పరిశ్రమలు మూత పడిపోవడంతో కార్మికులు అవస్థలకు గురవుతున్నారని, వీరికి తక్షణం ప్రభుత్వం సాయం అందించాలని, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు తక్షణ ఆర్థిక సాయం అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమల్లోకి నీరు చేరి రోల్డ్ గోల్డ్ సంబంధించిన సామాన్లు చెడిపోయాయని, ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని నష్టపరిహారాన్ని వెంటనే అందజేయాలని సీపీఐ నాయకులు మోదుమూడి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణ ఆర్థిక సాయం చేయాలని లేనిపక్షంలో రోల్డ్‌గోల్డ్ కార్మికులను సమీకరించి ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశానికి అధ్యక్షతగా కే కోటేశ్వరమ్మ వ్యవహరించగా కె. వెంకటేశ్వరమ్మ, ఎం. సరిత, ఎం. మరియమ్మ, ఈ కార్యక్రమంలో వర్కర్స్ పాల్గొన్నారు.

సైనికుల సంక్షేమ నిధి విరాళాల సేకరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : దేశ రక్షణ కోసం సైనికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎంతగానో పాటుపడుతున్నారని, వారి సంక్షేమ నిధి కోసం విరివిగా విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పిలుపునిచ్చారు. సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్లో జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విరాళాల సేకరణకై సైనిక సంక్షేమ స్టిక్కర్లను ఆవిష్కరించారు. అనంతరం సైనిక సంక్షేమ నిధి కోసం ఏర్పాటుచేసిన విరాళాల హుండీని ప్రారంభించి స్వయంగా విరాళాన్ని అందించారు. సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డీఆర్వో పెద్ది రోజా, మచిలీపట్నం ఆర్డీఓ ఎం. వాణి కూడా స్వయంగా విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సైనికులకు, మాజీ సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు సాయుధ దళాల పతాక దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. భారత సైనిక దళాలు మొక్కవోని దీక్షతో చూపిన దేశభక్తి, సాహసం, త్యాగాల పట్ల దేశం గర్విస్తోందన్నారు. పాకిస్తాన్, చైనా యుద్ధ సమయాలలోనూ, కార్గిల్ పోరాటంలోనూ, యూరి సెక్టార్లో తీవ్రవాదుల దాడి సమయంలోనూ, ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ మన సైనికులు ప్రదర్శించిన దైర్యసాహసాలు తెగువకు జాతి యావత్తు గర్విస్తోందన్నారు. పతాక నిధికి అందించే విరాళాలకు ఆదాయ పన్ను శాఖ చట్టం 1961 సెక్షన్ 80జి ద్వారా ఆదాయపన్ను రాయితీ లభిస్తుందన్నారు. గత సంవత్సరం పతాక నిధికి 14,86,382 రూపాయల విరాళం సేకరించి కృష్ణాజిల్లా రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచిందని, అందులకు కృషిచేసిన అందరికీ అభినందనలు తెలుపుతున్నానన్నారు.

నీరు పోయేందుకు చర్యలు

విశాలాంధ్ర-కూచిపూడి: "మిచౌంగ్"తుఫాను వలన కురిసిన వర్షాలతో ముంపు పాలైన పంట పొలాల్లో రెండు రోజులుగా నిల్వ ఉన్న ముంపునీటిని తొలగించేందుకు డ్రైనేజీ శాఖ అధికారులు శుక్రవారం ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగానే మొవ్వమండలంలో పద్దరాయుడుతోట, కోళ్ల పాలెం, రాచర్ల పాలెం, రామన్నపేట (గూడూరు మండలం) తదితర గ్రామాలలో పొలాల మునిగిపోవడానికి మూలమైన ఉప్పాయికోడు లో గుర్రపుడెక్క తో పాటు ఆటంకాలను తొలగించేందుకు ప్రొక్లైన్.తో పనులు నిర్వహిస్తున్నారు. దీని మూలంగా వేలాది ఎకరాలలోని నీరు పూర్తిగా తగ్గిపోయి పైరు ఊపిరి పోసుకునే మార్గం ఏర్పడింది. ఆ శాఖ ఏఈ రాంకుమార్ పర్యవేక్షణలో పొలాలలోని నీటిని దిగువ ప్రాంతానికి మళ్ళించే ప్రయత్నాలు నిర్వహిస్తున్నారు. దీనితో మందపాలెం వద్ద గల ఆయకట్టుపొలాలలోనీరు బయటకు వచ్చేందుకు వీలుగాప్రొక్లైనుతోపనులు కొనసాగిస్తుండటంతో దరిదాపు నాలుగు వేల ఎకరాల్లో నీరు తగ్గిపోతుందని పూడిక పనులను పర్యవేక్షిస్తున్న ఆర్బికే చైర్మన్ పేకేటి సీతారామిరెడ్డి వివరించారు. అధికారులు చేపట్టిన ముంపు తొలగింపు సహాయక చర్యలతో రైతులు కాసింత ఊపిరి పీల్చుకున్నారు.

నీటమునిగిన జగనన్న కాలనీలు

విశాలాంధ్ర - బంటుమిల్లి :- చిన్నపాటి వర్షానికే నీటమునిగే బంటుమిల్లి జగనన్న కాలనీ తుఫాను వర్షపు నీటికి నీటమునిగిన జగనన్న కాలని వాసు లకు మెరకలో మంత్రి జోగిరమేష్ ఎందుకు వివక్ష చూపుతున్నారో అర్థమవడం లేదని పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం బంటుమిల్లిలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి ఇలాకాలో జగన్ అన్న కాలనీలో నీట మునిగిన ఇళ్లను పరిశీలించిన పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ ,పెడన నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు కూనపరెడ్డి వీరబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశిలించి కాలనీవాసులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల పంపిణీ చేశాం,ఇళ్ల స్థలాలు ఇచ్చాం,30 లక్షల ఇళ్లు కట్టించాము, మట్టి తోలి మెరక చేయించాము ,ఇల్లు నిర్మించాము అని గొప్పలు చెబుతూ నాలుగేళ్ల ఏ ఒక్క పేదవాడికి కూడా నివాస యోగ్యమైన ఇళ్ల స్థలం గాని ఇల్లు గాని కట్టించిన పాపాన లేదు అని కాగిత అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాథ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి నూరు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొర్రాకాసి, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ప్రకటన

In the Court of the Motaor Accident Claims Tribunal Cum XII th Addl District judge at Vijayawada
M.V.O.P No: 130/2022
Between:-
Doddapaneni Santhi @ Kotapati Santhi and another............Petitioners,
And
G.Sita Rambabu and another ....Respondents
To,
R1, G.Sita Rambabu, S/o Trivedi, Hindu Aged 40 years Owner of Car bearing No: AP 39 BX 1415, R/o D. No:13-132-1, Post office Road, Tirupathamma Temple, Gannavaram Village & Mandal Krishna dt. A.P.
పై నెంబరు పిటీషను లో పిటీషనర్స్ తాలుకు రోడ్డు ప్రమాదం వలన డి. సాంబశివరావు ధనిపోయిన దానికి నష్టపరిహారం కోరుతూ పై పిటీషన్ దాఖలు చేయుగా, సదరు 1వ రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారి ఎదుట ది.19-12-2023 ఉదయం గం॥10.30ని॥ వాయిదా అయి ఉన్నది. కావున మీరు ప్రత్యక్షంగా గాని, లాయర్లు గారి ద్వారా హాజరై మీ అక్షేపణల తెలుపుకోనవలెను. లేని యడల పరోక్షంగా తీర్మానించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది 19 -12-2023
ఇట్లు:- నరహరిశెట్టి నరసింహారావు
న్యాయవాది, రంగన్నవీధి, విజయవాడ-1

నిత్యావసర వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర-పెడన: తుఫానుతో ఇబ్బందులు పడుతున్న యానాదుల కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ మేరకు పెడన మండలం నందిగామ సర్పంచ్ బొడ్డు చినబాబు, పార్టీ అధ్యక్షుడుపామర్తి వెంకటేశ్వరరావు 15 మంది యానాదుల కుటుంబాలకు బియ్యం, పప్పు దినుసులు కూరగాయలు పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెడన జడ్పీటిసి అర్జా. వెంకట నగేష్, యూత్ నాయకులు పామర్తి వంశీ, బుడ్డియ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-పెదపారుపూడి : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ శుక్రవారం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన సర్వ సమావేశం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్లలో 99 శాతం ప్రజలకు మేలు జరిగే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు.మిచౌంగ్ తుఫాన్ కారణంగా వరి పంట రైతుల కన్నీటిని తెప్పించిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తపరిచారు. మండలంలో పంట నష్ట అంచినా వేయడానికి అధికారులు మండలంలోని పొలాలను పరిశీలించిన పిదప ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఏ ఒక్క రైతుకు నష్టం లేకుండా ఆదుకుంటుందని ఎమ్మెల్యే కైలే సభా వేదికగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పామర్రు మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్మల ఉషారాణి, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి, తహసిల్దార్ వి నాగభూషణం, మండల ఈవోపిఆర్డి వంగా శ్రీనివాస్ (వంశీ), తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎన్నికల విధులకు 152 మంది

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఎన్నికల విధులకు సంబంధించి కృష్ణాజిల్లా లోని 7 శాసనసభ నియోజకవర్గాలకు 152 సెక్టార్లు మొత్తం 1763 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 152 మంది సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. కృష్ణా జిల్లాలోని గన్నవరం నియోకవర్గానికి సంబంధించి 26 సెక్టార్లకు 306 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వాటికి సంబంధించి 26 మంది సెక్టార్ అధికారులను, సెక్టార్ పోలీస్ అధికారులను నియమించారు. గుడివాడ నియోజకవర్గంలో 24 సెక్టార్లకు 230 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటికి సంబంధించి 24 మంది సెక్టార్ అధికారులను నియమించారు.అలాగే పెడన నియోజకవర్గానికి సంబంధించి 22 సెక్టార్లకు 216 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 22 మంది సెక్టార్ అధికారులను నియమించారు.ఇక మచిలీపట్నం నియోజకవర్గానికి సంబంధించి 16 సెక్టార్లకు 202 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటికి 16 మంది సెక్టార్ అధికారులను నియమించారు. పామర్రు నియోజకవర్గానికి సంబంధించి 19 సెక్టార్లు, 238 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటికి 19 మంది సెక్టార్ అధికారులను నియమించారు. చివరిగా పెనమలూరు నియోజకవర్గంకు సంబంధించి 15 సెక్టార్లు ఉన్నాయని వాటికి సంబంధించి 304 పోలింగ్ కేంద్రాలు ఉండగా,15 మంది సెక్టార్ అధికారులను నియమించారు.

నేటి డీటీఎఫ్ ధర్నాను జయప్రదం చేయండి: వరుణ కుమార్

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో శనివారం జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని డి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వరుణ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

దివ్యాంగునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఆపదలో ఉన్నవారికి మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూతనందించడం చాలా ఆనందాన్నిస్తుందని సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సభ పురస్కరించుకుని స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రంలో హాజరైన వివిధ రంగాల ప్రముఖుల సమక్షంలో ప్రమాదవశాత్తు కాలు కోల్పోయిన బొర్రా బాబూరావు అనే వ్యక్తి రోబోటిక్ కృత్రిమ కాలు కోసం రూ.25 వేలు వితరణ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్. అల్లాడ శ్రీనివాసరావు , మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు కె వేణుకుమార్, రాబర్ట్ సన్ పేట ఎస్ ఐ శ్రీనివాసరావు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా బాధిత వ్యక్తికి చెక్ రూపంలో సాయం చేశారు.

SESHADRI RAO
GUDLAVALLERU ENGINEERING COLLEGE
Seshadri Rao Knowledge Village, GUDLAVALLERU - 521 356, Krishna District, A.P.
Ph: 08674-273737/273888, 274649, Fax No.08674-273957

Notification for Admissions into 1st MBA under Category "B" - Convener SPOT ADMISSIONS for the Academic Year 2023-24

Applications for admission into **1st Year** MBA course under **Category B Admissions** may be obtained from the college office or downloaded from the college website **www.gecgudlavalleru.ac.in** on or before **13-12-2023.Category B Seats: MBA - 18** Filled in applications along with copies of relevant certificates should be submitted in the college office on or before **11-12-2023** by paying the registration fee of **Rs.2,000/-** in the form of cash or D.D. The eligibility and admission will be as per the Government Orders. Annual Tuition Fee is **Rs.50,000/-**.

Spot Admission to the vacant seats in 1st MBA will be conducted on 11-12-2023 at 10AM as per guidelines of the Convener APICET 2023. Interested students shall appear for seletion and admission along with all original certificates. Tuition fee of Rs.47,900/-. For other details contact college office 9848779121.

SRGEC/Advt/2023, dt.08-12-2023 Secretary & Correspondent

పెదపూడి జగనన్న కాలనీకి దారేది ?

విశాలాంధ్ర-కూచిపూడి : మిచౌంగ్ తుఫాను దెబ్బతో మొవ్వ మండలంలోని జగనన్న కాలనీల ప్రధాన, అంతర్గత రహదారులు జలమయమయ్యాయి. వర్షాలు తగ్గి మూడు రోజులు దాటుతున్న పలు కాలనీలలో శుక్రవారం నాటికి కూడా నీరు పోక రహదారులు జలదిగ్బంధంలోనే ఉన్నాయి. దీనితో పలుచోట్ల ఆ కాలనీలనుంచి ప్రధాన గ్రామాలకు రా(లే)ని పరిస్థితి ఏర్పడింది. పెదపూడి, కూచిపూడి, మొవ్వ, కోసూరు, అయ్యంకి, పెదముత్తేవి, కాజ తదితర ప్రాంతాలలో పక్కా గృహాలు నిర్మించుకొని నివాసముంటున్న పలువురు బయటకు రాలేని పరిస్థితి దాపురించింది. మండలంలోని పెదపూడి జగనన్న కాలనీ లో సుమారు 100 మందికి వరకు ఇళ్ళునిర్మించుకుని నివాసం ఉంటున్నారు. ఆజగనన్న కాలనీ ఈనాటికి వర్షపు నీటి మధ్యనే కొనసాగుతోంది. ఆ కాలనీలో నివసించే కుటుంబాలకు సంబంధించిన పిల్లలు చదువుకోటానికి మొవ్వ రోడ్డు లోని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తారు. అయితే మోకాళ్ళలోతు నీళ్లతో రోడ్డు ఉండటంతో ఏ విధంగా బడికి పంపాలో తెలియక తల్లిదండ్రులు సతమతమవుతున్నారు. నిత్యావసరాల కోసం కూచిపూడి సెంటర్ కు రావాలన్నా ఇబ్బందిగానే ఉంది. అంతేకాకుండా రోజుల తరబడి నీరు నిలబడి ఉంటే దోమలు వ్యాప్తి చెంది అంటు రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని భయపడుతున్నారు. ప్రజాప్రతినిధులు ఇంజనుల ద్వారా నీరుతోడించి బయటికి పంపే మార్గం చేయాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

ఉపాధి కల్పనలో పాలకుల విఫలం : ఈశ్వరయ్య

విశాలాంధ్ర-విజయవాడ: ఉపాధి, ఉద్యోగాల కల్పనలో మోదీ, జగన్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమావేశంలో మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో శుక్రవారం నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీ ఉద్యోగాలపై వైసీపీ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో వైఫల్యం చెందిందన్నారు. 26 జిల్లాల్లో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాకపోవడం, ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వకపోవడం వల్ల నిరుద్యోగ యువత ఉపాధి, ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నారని తెలిపారు. ఉద్యోగాలు భర్తీ చేయకపోతే నిరుద్యోగులకు నెలకు రూ.10 వేల భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయాలని, నేటి నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఢిల్లీలో జాతీయస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పరుచూరి రాజేంద్రబాబు, నక్కి లెనిన్‌బాబు పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు జి.సంతోశ్‌కుమార్, ఎం.నాగరాముడు, కత్తి రవి, మొజ్జాడ యుగంధర్, వై.బాబి, సుబ్బారావు, కోణాల శ్రీనివాస్, జంగాల చైతన్య, షేక్ మున్నా, అప్పన్న, లక్ష్మణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

13న సీపీఐ ఎన్టీఆర్ జిల్లా వర్క్‌షాప్

విశాలాంధ్ర-విజయవాడ : ఈ నెల 13వ తేది బుధవారం సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ దాసరి భవన్‌లో ఉదయం 10 గంటలకు ఈ వర్క్‌షాప్ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఉపన్యాసకులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, అక్కినేని వనజ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్.కోటేశ్వరరావు, సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పాల్గొంటారని వివరించారు. ప్రాధాన్యత గల ఈ సమావేశానికి గ్రామ శాఖా కార్యదర్శులు, పట్టణ, నగర వార్డులు, డివిజన్ శాఖల కార్యదర్శులు, మండల కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు సకాలంలో హాజరై భవిష్యత్తు కార్యకలాపాల రూపకల్పనకు భాగస్వాములు కావాలన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో రాయనపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు కోరారు. విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామంలో ఈ నెల 9న నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు అర్హతగలిగిన ప్రతి ఒక్కరికి అందించాలనే లక్ష్యంతో దేశ ప్రధాని వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సంకల్ప యాత్రను గ్రామ, నగర పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో నిర్వహించి పథకాలపై అవగాహన కల్పించి అర్హత ఉండి ఇంకా ఎవరైనా మిగిలితే వారికి కూడా పథకాలను వర్తించేచనున్నట్లు తెలిపారు. రాయనపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 9వ తేది ఉదయం నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొననున్నట్లు చెప్పారు. బలహీన వర్గాల అభ్యున్నతి, మహిళాసాధికరిత, స్వయం సహాయ సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధి, ఆయుష్మాన్ భారత్, పీఎం జన్ ఆరోగ్య యోజన, జన ఔషధి సుగమ్ పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన స్టాళ్లతో పాటు మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు, పీఎం వీడియో సందేశాన్ని ప్రజలు తిలకించేలా ఎల్ఈడి స్క్రీన్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అదితిసింగ్, డ్వామ పీడీ సునీత, డీఎం అండ్ హెచ్‌వో డా.సుహాసిని, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ సుమాన్, డీపీవో జయచంద్ర గాంధీ పాల్గొన్నారు.

19న సెమి క్రిస్మస్

సెమి క్రిస్మస్ వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు భాగస్వాములై వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు క్రైస్తవ మత పెద్దలను కోరారు. స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ శుక్రవారం మైనార్టీస్ కమీషన్, ఏపీ క్రిస్టియన్, ఫైనాన్స్ కార్పోరేషన్, ఆర్‌సీఎం, సీఎస్ఐ, బాప్టిస్ట్, బిషప్ లూథరన్, సాల్వేషన్ ఆర్మీ, ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంస్థల మత పెద్దలతో సెమి క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లుపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేది సాయంత్రం నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే సెమి క్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరుకానున్నారన్నారు. క్రిస్మస్ మాసాన్ని పురస్కరించుకుని సీఎం క్రిష్టియన్ సోదర, సోదరిమణులతో క్యాండిల్స్ వెలిగించడం, క్రిస్మస్ కేక్ కటింగ్, తేనేటీ విందులో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతారన్నారు. ఈ సమావేశంలో ప్రోటోకాల్ డైరెక్టర్ సుబ్రమణ్యరెడ్డి, జేసీ డా.సంపత్‌కుమార్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, సీఎం ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ జోషి, డీఆర్‌వో నాగేశ్వరరావు, వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, ఏరపీపీఎస్‌సీ సభ్యులు సోని ఉడ్, మైనార్టీ కమీషన్ వైస్ చైర్మన్ డా.డానియెల్, ఏపి క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ, ఎండీ శేఖర్, వీఎంసీ అడిషనల్ శకుంతల, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ షంషున్నీసా బేగం, ఆర్‌సీఎం చర్చిల అధ్యక్షులు ప్రసాద్, ఎడ్వైజర్ ఫాదర్ బాలా, ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చి చైర్మన్ ప్రవీణ్, పాస్టర్ అరుణకుమార్, సీఎస్ఐ బిషప్ చాంప్లిన్. రెవ కరుణనిధి, బాప్టిస్ట్ జీఎస్ ఫిలోమన్ కుమార్, ఏపీ స్టేట్ క్రీస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఎవో రత్నమహేష్, సాల్వేషన్ ఆర్మీ మేజర్ పాల్‌కుమార్, కమాండర్ మాణిక్యరావు పాల్గొన్నారు.

వైద్యరంగంలో పెనుమార్పులు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గతంలో ఎన్నడూ లేని విధంగా 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటుచేసి వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. స్థానిక కోదాడ రోడ్డు వాగ్దేవి మహిళా కళాశాల వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నర్సింగ్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను, వారి తనయులు యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రోజురోజుకు పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతున్న జగ్గయ్యపేట ప్రాంతంలో వైద్య సేవలను మరింత అభివృద్ధి పరిచేందుకు మొట్టమొదటిసారిగా నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గతంలో బీఎస్సీ నర్సింగ్ చదవాలి అంటే సూదూరప్రాంతాలకు వెళ్లి కోర్సు చేయడానికి విద్యార్థులు అవస్థలు పడేవారని, అలాంటిది నేడు జగ్గయ్యపేట నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మహిళా నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయడం హర్షనీయ మన్నారు. బిఎస్సి నర్సింగ్ చదువుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ పరిహారం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలంలోని పరిటాల మరియు శివారు గ్రామాల్లోని దెబ్బతిన్న పంట పొలాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పండితులకు జగన్ మోహన్ రావు శుక్రవారం పరిశీలించారు. పంట పొలాల్లోకి వెళ్ళటానికి ట్రాక్టర్ పై తిరుగుతూ మోకాళ్ళ లోతు నీళ్లలో సైతం క్షేత్రస్థాయిలో రైతుల వద్దకు వెళ్లి వారి బాధలను ఆవేదనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేను మాట్లాడుతూ ముఖ్యంగా కంచికచర్ల మండలంలో ఎక్కువగా వాణిజ్య పంటలైన మినుములు, పెసలు, మొక్కజొన్న, జొన్న, ఉప్పు శనగ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని కొన్ని పంట పొలాల్లో ఇంకా వర్షపు నీరు బయటకు పోని పరిస్థితి ఉందని తెలిపారు. నష్టపోయిన రైతులందరికీ న్యాయం జరిగేలా అధికారులు పంట నష్ట వివరాలను నమోదు చేసి, ఖచ్చితమైన నివేదికలు సమర్పించాలని. పంట నష్టం అంచనాలు సిద్ధం చేసే సమయంలో అధికారులు, సిబ్బంది ఎలాంటి అలసత్వం వహించకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించి సాగు చేసిన పంట చేతికి వచ్చి నోటికి అందకపోతే ఆ బాధ వర్ణనాతీతమని రైతుల కంట నీళ్లు చూస్తుంటే బాధ కలుగుతుందని. ఆవేదన వ్యక్తం చేశారు. పరిటాల గ్రామ చెరువు కట్ట వెంబడి పంట పొలాల్లోని నీరు బయటకు వెళ్లే విధంగా డ్రైనేజీ మాదిరిగా ఏర్పాటు చేయాలని, దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట పొలాల్లోని వర్షపు నీరు పూర్తిగా బయటకు పోయాక అధికారులు రైతుల పక్షాన ఉండి రైతులకు న్యాయం జరిగేలా మరింత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టిందని రైతులు ఎక్కడ అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా గ్రామాల రైతులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సెస్ వసూలు మార్గదర్శకాలు అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : భవన నిర్మాణాలు చేపట్టే యజమానుల నుంచి చట్టపరమైన మార్గదర్శకాలకు అనుగుణంగా ఒక్క శాతం సెస్ వసూళ్లు సక్రమంగా వసూలయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో భవన, ఇతర నిర్మాణాల యజమానులు ఒక్క శాతం సెస్ వసూలు విధానంపై కలెక్టర్ శుక్రవారం కార్మిక, వివిధ శాఖల అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమానికి భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కృషి చేస్తోందన్నారు. నిర్మాణాలు చేపట్టే అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కాంట్రాక్టర్లు ద్వారా నిర్మాణ పనులుకు కాంట్రాక్టర్లు, ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీలకు చెల్లించాల్సిన బిల్లుల నుంచి ఒక శాతం సెస్‌ను మినహాయించి ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు చెల్లితంచాల్సి ఉందన్నారు. ఈ విధానం సక్రమంగా అమలుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విధిగా 1 శాతం ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షే బోర్డుకు చెల్లిస్తున్నదీ లేనిదీ ప్లాన్‌కు అనుమతులు ఇచ్చే సమయంలోనే పరిశీలించాలన్నారు.

15న తెలుగు గళా పురస్కారాలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈ నెల 15న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు గళా పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు అధికార భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.విజయబాబు తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఆయన శుక్రవారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో జీవిత సాఫల్య పురస్కారాలు, తెలుగు గళా ప్రతిభా పురస్కారాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలుగు భాషకు కృషి చేస్తున్న వారిని గుర్తించి సత్కరిస్తున్నట్లు తెలిపారు. తెలుగు భాషపై నిర్లక్ష్య జరుగుతోందనే ప్రచారం జరుగుతోందని, మన కోసం, మన పాలన కోసం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు తెలుగు భాష, భావితరాల కోసం ఇంగ్లీషు భాషని అన్నారు. తెలుగు భాషా వికాసానికి కేవలం రచనల ప్రాతిపదికనే కాకుండా మౌఖిక భాషకు కూడా ప్రాధాన్యం పెరిగిన నేపథ్యంలో మౌఖిక భాషలో ప్రతిభావంతులను సత్కరించేందుకు తెలుగు గళా ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 19న అనంతపురంలో విస్తృత స్థాయిలో అనంతరం భాషా వైభవ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రాంతాల వారీగా కార్యక్రమాలు నిర్వహిస్తామని, త్వరలో పత్రికా రచయితలకు కూడా అవార్డులు అందిస్తామని వివరించారు. విలేఖర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పాల్గొని మాట్లాడారు.

విద్యుత్ శాఖ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-వత్సవాయి : మండలంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ జెడి కమలాకుమారి ఆధ్వర్యంలో 41 బృందాలుగా ఏర్పడిఆకస్మిక తనిఖీలు నిర్వహించగా 2639 సర్వీసు లను పరిశీలించగా 270 సర్వీసుల అధిక లోడు పై 7,40,000 అపరాధ రుసుమును విధించడం జరిగింది ఈ సందర్భంగా విజయవాడ రూరల్ జెడి జిబి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని విద్యుత్ చౌరాణికి పాల్పడితే ఎంతటి వారైనా శిక్షర్హులవుతారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజినెస్ ఏ డి ఈ నవీన్ కుమార్ రూరల్ ఏఈ లు డి లు వత్సవాయి ఏఈ వెంకటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు

మహిళాశక్తితో అభ్యున్నతి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ, ఎస్టీ మహిళల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతనంగా ప్రవేశ పెట్టిన ఉన్నతి మహిళా ఆటో శక్తి పథకం ఎంతగానో ఉపయోగపడుతోందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నందు జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండలాలలో ఉన్నతి మహిళా శక్తి పథకం క్రింద అర్హులైన నలుగురు డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆటోలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల మహిళల జీవనోపాధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నతి మహిళాశక్తి పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా వడ్డీలేని రుణాలు అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, మండల సమైక్య అధ్యక్షురాలు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను అదుకోవాలి : శివాజి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో రైతులు తుఫాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయి అల్లాడుతుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకుండా శంకుస్థాపన చేసిన పనులకే తిరిగి శంకుస్థాపన చేసే పనిలో బిజీగా ఉన్నారని కృష్ణా డెల్టా పరిరక్షణ సమితి నాయకులు కొలనుకొండ శివాజీ ఆరోపించారు. శుక్రవారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన కొత్తలో రాష్ట్రంలో ప్రసిద్దిగాంచిన ఇంద్రకీలాద్రి దేవస్థానాన్ని అభివృద్ధికై 70 కోట్లు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ పనులు నేటికీ అతిగతి లేవన్నారు. ఇప్పుడు తాజాగా 25 కోట్లతో దుర్గగుడి అభివృద్ధి పనులకు గతంలో చేసిన శంకుస్థాపనకు మళ్ళీ శంకుస్థాపన చేయడం శోచనీయమన్నారు. దసరా ఉత్సవాల్లో కనీస సౌకర్యాలు లేక భక్తులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారన్నారు. కార్తీక మాసంలో కృష్ణా నది స్నానమాచరించినందుకు వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

'నాద తరంగం ఝుమ్మంది గానం'

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : రాగలహరి, ఫ్రెండ్స్ ఆర్కెస్ట్రా సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై ఝుమ్మంది నాదం పేరిట జరిగిన సిరి సంగీత విభావరి గాయకుల గానం ఝుమ్మంటూ నాద తరంగాలలో ఓలలాడించింది. కళాతపస్వి కె విశ్వనాథుని స్మరించుకుంటూ గాయనీ గాయకులు స్వాతి మీరా కుమార్, వి కామేశ్వరి, దండు చంద్రశేఖర్, సయ్యద్ అలీ, అయ్యప్పన్, తదితరులు శంకరా నాదశరీరా, సంగీత సాహిత్య సమలంకృతే, శ్రుతి నీవు గతి నీవు, నెమలికి నేర్పిన నడకలివి, మావిచిగురు తినగానే, ఝుమ్మంది నాదం సయ్యంది పాదం, వటపత్ర సాయికి, సువ్వి సువ్వి సువ్వాలమ్మ, సీతాలు సింగారం వంటి ఆణిముత్యాలైన పాటలను శృతి లయలను చక్కగా పోషిస్తూ పాడి వినిపించారు. అతిథులుగా చింతకాయల చిట్టిబాబు, ప్రసూనా రామన్ తదితరులు పాల్గొని కళాకారులను అభినందిస్తూ ప్రసంగించారు.

రైతులను ఆదుకోవాలి : రాజేశ్వరరావు

విశాలాంధ్ర-గంపలగూడెం : మీ చెంగు తుఫాను వలన తడిసిన వరి, మిరప, పత్తి పంటను తెలుగు దేశం పార్టీ నాయకులు శుక్రవారం లింగాల, గంపలగూడెంలో పరిశీలిం చారు. అనంతరం విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరు. రాజేశ్వర రావు మాట్లాడుతూ తుఫాను వలన జిల్లాలో వ రి, మిరప, పత్తి తదితర పంటలకు తీరని పంట నష్టం వాటిలిందని తెలిపారు. రైతులు తడిసిన పంట పొలాలను ఏమి చేయాలో తెలియక పొలాల చుట్టూ తిరుగుతుంటే ముఖ్యమంత్రి వైఎస్. జగన్ , మరియు మంత్రులు పంట ల ను పరిశీలించకపోగా కనకదుర్గ గుడి వద్ద శంకుస్థాపన చేయటం ఏమిటని ఆయన విమర్శించారు. వరి, పత్తికి ఎకరాకు 40,000, మిరప తోటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం వెంటనే రైతుల కు అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎస్పి ఎదమకాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వై .పుల్లయ్య చౌదరి స్థానిక సర్పంచ్ కోట. పుల్లమ్మ, మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థి దశ జీవితానికి పునాది

విశాలాంధ్ర-కంచికచర్ల: విద్యార్థులు నిరంతరం శ్రమించి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోని చదువు తున్న కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని వీరులపాడు జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య అన్నారు. కంచికచర్ల పట్టణంలోని ఇమ్మాక్యులేట్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫైన్ ఆర్ట్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో వీరులపాడు మండల జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కీర్తి సౌజన్య మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థి దశ జీవితానికి పునాది వంటిదని, విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకుంటే జీవితం ఎంతో చక్కగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కీర్తి సౌజన్యని కాలేజీ యాజమాన్యం దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. వెజిటబుల్స్ ద్వారా తయారుచేసిన పరికరాలు, మెన్స్ ఫ్యాషన్ డిజైన్, మహిళల మెహందీ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజారమణి, గ్రామ సర్పంచ్ రామావత్ కోటి, రిటైర్డ్ టీచర్ రమణమూర్తి, విజయరాణి స్కూల్ ప్రిన్సిపల్ క్రీస్తు రాణి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: గ్రామీణ స్థాయిలో కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ సూచించారు. మండలంలోని వేమిరెడ్డిపల్లి, మారేమండ గ్రామాల్లో శుక్రవారం జరిగిన భారత్ వికసిత్ సంకల్ప యాత్ర ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజల జీవన ప్రమాణాల పెంపు దిశగా ప్రభుత్వం చేపట్టిన పలు పథకాలను ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన గోడపత్రికలను ఆమె స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ నేతలు, గ్రామ ప్రముఖులతో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పంతంగి విజయకుమారి, నందమూరి శ్రీరామచంద్రప్రభు, బీజేపీ జిల్లా నాయకుడు పులపాక బాబు, మండల నాయకులు లాము కొండలరావు, పిల్లి యలమందారావు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-నందిగామ: తక్కెళ్ళపాడు గ్రామ రైతులతో కలిసి నీట మునిగిన వరి పంట పొలాలను పరిశీలించిన నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి. ఈ సందర్భంగా రైతులతో కలిసి వీరాస్వామి మాట్లాడుతూ మిచాంగ్ తుఫాను వలన రైతులు పూర్తిగా నష్టపోయారని, ముఖ్యంగా చేతికి వచ్చిన వరి పంట పూర్తిగా పడిపోయి, పంట పొలాల్లో నీరు నిలిచిపోయిందని పంట పూర్తిగా నష్టపోయిందని వీరాస్వామి ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 20,000 ఇవ్వాలని ప్రభుత్వన్నీ వీరాస్వామి డిమాండ్ చేశారు. తీవ్రంగానష్టపోయిన కౌలురైతు బండి వెంకటేశ్వరరావు, మరియు పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులు ఇరుకు మోహనరావు, కోటయ్యతో నందిగామ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తంగిరాల సౌమ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్ ఛార్జ్ ఉన్నం అప్పారావు, యూనిట్ ఇంచార్జ్ తెలుగు యువత నాయకులు గరిమెడి సురేష్, నందిగామ మండల తెలుగు రైతు నాయకులు, మాజీ ఎం.పి.టి.సి దాములూరి రామచంద్రరావు, మండల ఎ.స్సీ సెల్ నాయకులు మార్కపుడి సంగయ్య, అడవిరాలపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ బండారు రోశయ్య, తక్కెలపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గర్మిడి శ్రీనివాసరావు, తక్కలపాడు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గర్మిడి సత్యనారాయణ, మరియు తదితర రైతులు పాల్గొన్నారు.

పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-గంపలగూడెం : మీ చెంగు తుఫాను వలన తడిసిన వరి పొలాలను శుక్రవారం నాడు వ్యవసాయ శాస్త్రవేత్తలు మండలంలోని వినగడప, కొత్తపల్లి, గంపలగూడెం తదితర గ్రామాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా గరికపాడు వ్యవసాయ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ మధు వాణి మాట్లాడుతూ తడిసిన వరి పంటపై రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ ,స్థానిక వ్యవసాయ అధికారి బి. సాయి శ్రీ ,వ్యవసాయ శాఖ అధికారులు ,రైతులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDL SENIOR CIVIL JUDGE AT, VIJAYAWADA

O.S.26/2023

Between :
Nemalikanti Venkata Lakshmi Devi, W/o. David, Working as a Teacher, R/o. D.No. 31-3-12B, Maszeed Street, Maruthi Nagar, Vijayawada.
And
Yaram Rama Devi and 5 others - Defendants

To
ప్రతివాది నెం.1: **Yaram Rama Devi,** W/o. Late Venkata Siva Subba Rao, Hindu, aged about 50 yrs, Housewife, D.No : 32-40-62, Yaramvari Street, Machavaram, Vijayawada-4.
ప్రతివాది నెం.2: **Dasari Malleswari,** W/o. Gabriyel, Hindu, aged 33 years, Ex-Corporator, 5th Floor, 1st New Apartment, Nerellavarivari Street, Machavaram Down, Vijayawada-4.
ప్రతివాది నెం.3: **Peyyala Jayasri,** W/o. Rambabu, Hindu, aged 32 years, R/o. Malapalli, Bodapadu Village, Nunna Mandal, Krishna District.
ప్రతివాది నెం.4: **Lam Anjali Devi,** W/o. Lam James, Hindu, aged 29 Years, R/o. Malapalli Pedavadlapudi Village, Mangalagiri Mandal, Guntur District.
ప్రతివాది నెం.5: **Yaram Venkateswara Rao,** S/o. Late Venkata Siva Subba Rao, Hindu, aged 25 years, Employment, R/o. D.No : 32-40-62, Yaramvari Street, Machavaram, Vijayawada-4.
ప్రతివాది నెం.6: **Burudugadda Padma vathi,** W/o. B. Vijaya Kumar, Hindu, aged 23 yrs, R/o. Malapalli, Kunchanapalli Village, Tadepalli Mandal, Guntur District.

పై నెంబరు దావా ప్రొసీడింగ్స్‌లో ఒకటి నుండి ఆరవ ప్రతివాదులకు కోర్టువారు పంపిన నోటీసులు అందకపోవుట వలన పై తెలిపిన కోర్టునందు **దీ. 4-1-2024వ తేదీన ఉదయం 10.30ని॥లకు** ప్రత్యక్షంగాగానీ, వకీలుద్వారా గానీ హాజరు కావలెను. అట్లుకానిచో సదరు దావా ప్రొసీడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 4-1-2024

I. VENKATESWARA RAO, B.Com., B.L.,
I. VIKRAM KUMAR, B.A., B.L.
Advocates, # 29-27-66,
Suryanarayana Street, Suryaraopet,
Vijayawada - 520 002.
Phone : 0866-2437267,
cell : 9848150815, 9502368338
విజయవాడ, తేది : 8-12-2023

ఆంధ్రప్రదేశ్ జెమ్ అండ్ జ్యూయలరీ ఫెయిర్ బి2బి ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ఏపి బులియన్ గోల్డ్, సిల్వర్ డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ మరియు యునైటెడ్ ఎగ్జిబిషన్స్, చెన్నైవారి సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 8,9 %ఽ% 10 తేదీలలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్లోనే అతి పెద్ద బి2బి జ్యూయలరీ ఎగ్జిబిషన్ ఈరోజు విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్ నందు పరిశ్రమ ప్రముఖులచే ప్రారంభించబడింది. ఈ సందర్భంగా ఎపి బులియన్ గోల్డ్ సిల్వర్ మరియు డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపిల్వాయి విజయ కుమార్ మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన జ్యూయలరీ ఉత్పత్తిదారులు మరియు హెూల్సేల్ వ్యాపారస్తులను అభినందిస్తూ ఇటువంటి ప్రదర్శనల వలన జ్యూయలర్స్ వేరే ప్రాంతాలకు వెళ్ళే అవసరం లేకుండా వారు వున్న చోటునే కొనుగోలు చేసుకునేందుకు ఎపిజిజెఎఫ్ ఒక సదవకాశం అని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలోని నగల వ్యాపారస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచు కోవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఎగ్జిబిషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.కె. మనోజ్ మాట్లాడుతూ ఈ సారి నిర్వహిస్తున్న 2వ ఎడిషన్ అయిన ఈ బి2బి ఎగ్జిబిషన్ గత సంవత్సరం కన్నా పెద్దదని సందర్శకుల కోసం మరోక రోజు పొడిగించి 3 రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలుపుతూ, ఈ బి2బి ప్రదర్శనలో 5,00,000పైగా జ్యూయలరీ డిజైన్స్, 75,000 విస్తీర్ణంలో భారతదేశమంతటి నుండి విచ్చేసిన జ్యూయలర్స్ ఏర్పాటుచేసిన 300కు పైగా స్టాల్స్, 150కి పైగా తయారీదారులు %ఽ% హెూల్సేల్ ప్రదర్శనదారులు పాల్గొంటున్నారని, ఈ ప్రదర్శనకు 20,000కు పైగా నగల వ్యాపారస్థులు రాగలరని ఆశిస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ చీఫ్ స్టేట్ ఆర్గనైజర్ శాంతిలాల్ జైన్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ శంకరరావు బొమ్మిశెట్టి, రాష్ట్ర కోశాధికారి సేఠ్ అనిల్ కుమార్, యునైటెడ్ ఎగ్జిబిషన్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.కె.మనోజ్ పాల్గొన్నారు.

మినీ వాటర్ ఫౌంటెన్ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి ప్రధాన ద్వారం వద్ద 12 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న వాటర్ ఫౌంటెన్ నిర్మాణ పనులకు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కృషితో పట్టణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు. దానిలో భాగంగా హాస్పటల్ అభివృద్ధితోపాటు సుందరీకరణకు కూడా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇప్పటికే ఐసీయూ నిర్మాణం, అంతర్గత సిసి రోడ్లు, క్యాంటీన్ తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. 12 లక్షల రూపాయలతో అందంగా నిర్మించబోయే ఈ ఫౌంటెన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

శానిటేషన్ పై దృష్టి సారించండి..

విశాలాంధ్ర-కూచిపూడి : మిచౌంగ్ తుఫాను కురిసిన వర్షాలు గ్రామాలను అతలాకుతలం చేశాయని, ఈ నేపథ్యంలో పంచాయతీ సిబ్బంది శానిటేషన్ పై దృష్టి సారించి అంటు రోగాలు ప్రబలకుండా చూడాలని మొవ్వ మండల పంచాయతీ విస్తరణ అధికారి వీర్ల సీతారామరాజు సూచించారు. మొవ్వ ఎండిఓ కార్యాలయంలో వి సుధా ప్రవీణ్ అధ్యక్షతన ... పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులకు, దీనిపై పలు సూచనలు ఇచ్చారు. వర్షపు ప్రాంతాలలో నిలబడిన నీటిని తొలగించి దోమలు విస్తరించకుండాబ్లీచింగ్ గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ఆదేవిధంగా మంచినీటిట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలని హితవుపలికారు. శానిటేషన్ తదితర అంశాలపై జిల్లా అధికారులు సైతం ప్రత్యేక దృష్టి పెట్టారని ఏ ఒక్కరూ అలసత్వం వహించవద్దని వెల్లడి చేశారు. ఇదే సందర్భంగా పంచాయతీరాజ్ చట్టంపై కూడా అవగాహన కల్పించారు. పారిశుద్ధ్యం, మురుగు కాలువల శుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వీరితోపాటు జిల్లా రిసోర్స్ పర్సన్ ధర్మరాజు పాల్గొని సూచనలిచ్చారు.

ఓటర్ల నమోదులో జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కూచిపూడి : కొత్త ఓటు నమోదు మరొక 24 గంటలవ్యవధిమాత్రమే ఉండటంతో సమాచారంలో వివిధ విషయాలను తెలియచేయుటకు పోలింగ్ కేంద్ర అధికారులు జాగ్రత్తలు వహించాలని మండల తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ సూచించారు. మొవ్వమండల తాసిల్దార్ కార్యాలయంలో రెండు గంటల పాటు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న 54 కేంద్రాల బిఎల్ఓలకు శుక్రవారం పలు సూచనలు ఇచ్చారు. కొత్త లిస్టులో డబుల్ ఎంట్రీలు ఉన్నా, ఓటరుపేర్లలో తేడాలు వచ్చినా, వయస్సు, తండ్రి పేరు, భర్త పేరు అడ్రస్ మార్పు తదితర అంశాలను సరి చేయాలంటే ... తీసుకోవాలని ... ఓటర్లు చేసుకోవాల్సిన పాత, కొత్త అంశాలపై ... రాజకీయ పార్టీల నుంచి ఏ విధమైన ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. ... ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఈ సిహెచ్ గోపాల రావు, ఆర్ఐ ఈడే విజయలక్ష్మి, జి.ఏ .శామ్యూల్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

10న అయ్యప్ప స్వామి పడిపూజ

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక బంటుమిల్లి రోడ్డులో వేంచేసియున్న శ్రీ స్వామి అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో మండల మరియు మకర జ్యోతి మహోత్సవాలు శుక్రవారంతో 21వ రోజుకు చేరుకున్నాయి. స్వామివారికి మండల పూజ నిర్వహించిన అనంతరం సర్వ మాలధారులు, దీక్షదారులకు అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు చేశారు. మండల పూజా మహోత్సవాలలో భాగంగా ఈనెల 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు స్వామి వారి పడిపూజ మహోత్సవాలు జరుగుతాయని దేవస్థానం అన్నదాన కమిటీ సభ్యులు తెలియజేశారు. కేరళ తాంత్రి ... నంబూద్రి ఆధ్వర్యంలో స్వామి వారి పడునెట్టాంబడి పూజా మహోత్సవాలు జరుగుతాయని, పూజా కార్యక్రమంలో సర్వ దీక్ష దారులు పాల్గొనాలని అన్నదాన కమిటీ సభ్యులు తాళ్లూరి సుబ్బారావు, కొత్త వీరయ్య కోరారు.

ప్రతి మహిళ ఆరోగ్యంపై అప్రమత్తం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : ప్రతి మహిళ తమ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని అక్కినేని ఉమెన్స హాస్పిటల్స్ చైర్పర్సన్, ప్రముఖ మహిళా వైద్య నిపుణురాలు డాక్టర్ అక్కినేని మణి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల యుజీసీ ఉమెన్స్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు, మహిళలకు వైద్య పరీక్షలతో పాటుగా మహిళా ఆరోగ్య సమస్యలపై అవగాహనా సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అక్కినేని మణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదోక వ్యాధి వచ్చినప్పుడే ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలను చేయించుకోవటం జరుగుతుందన్నారు. అయితే ఒక వయస్సు వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జనరల్ హెల్త్ చెకప్లను చేయించుకోవటం అవసరసమన్నారు. తద్వారా ఏదైనా సమస్య ఉంటే ముందుగా గుర్తించటానికి అవకాశముంటుందని, చక్కని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని

సూచించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం సైతం సమస్యలకు దూరంగా ఉంటుందన్నారు. ప్రధానంగా ఇటీవల ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా చాలా అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయన్నారు. బాలికలు తమ జీవనశైలిని క్రమశిక్షణాయుతంగా ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పౌష్టికాహారం, వ్యాయమం, క్రమశిక్షణాయుత జీవనశైలితో ఆరోగ్యంతో పాటుగా చక్కని విజయాలను సైతం అందుకోవచ్చని వివరించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ తమ కళాశాలలో సగానికి పైగా విద్యార్థినులు ఉన్నారన్నారు. వారందరికీ చక్కని ఆరోగ్యాన్ని అందించేందుకు ఎప్పటికప్పుడు పలు అవగాహనా సదస్సులను నిర్వహిస్తున్నామని వివరించారు. విద్యార్థినులు ఆయా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అక్కినేని మహిళా హాస్పిటల్స్ వైద్యులు విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. అలాగే ఆయుర్వేద శిబిరాన్ని సైతం నిర్వహించారు. కార్యక్రమాన్ని స్టడీ సెంటర్ వీ శైలజ నిర్వహించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి, వైద్య నిపుణులు డాక్టర్ ధర్మజ దండమూడి, డాక్టర్ సౌమ్య దావులూరి, డాక్టర్ స్ఫూర్తి రామినేని, డాక్టర్ ఎం సుస్మితరెడ్డి, డాక్టర్ పద్మజ రుద్రరాజు తదితరులు ఆయా అంశాలపై ప్రసంగించారు.

దానాల్లోకెల్లా అన్నదానం మిన్న : నాగకుమారి

విశాలాంధ్ర-పెడన: రాబోయే రోజుల్లో దేశ భవిష్యత్తును తీర్చిదిద్ది వ్యక్తులే విద్యార్థిని విద్యార్థులు, అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు నాడు నేడు ద్వారా సుందరంగా తీర్చిదిద్దారని అటువంటి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో తనను భాగస్వామిని చేసినందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బొద్దు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని తన సొంత ఖర్చులతో అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని చెప్పిన మహనీయుల మాటలను అనుసరించి ఈ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి చక్కటి అలవాటులు అలవర్చుకుని దేశ ప్రగతిని పెంపొందించేలా ఉండాలని విద్యార్థిని, విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్ కౌన్సిల్ సభ్యులు, రహో తున్నీసా, అబ్దుల్ ఖయ్యూం బాబులాల్, మెట్ల సుబ్రహ్మణ్యం, ఉమ్మిడి తనుజ, కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, వైఎస్ఆర్ పట్టణ యువ నాయకులు కటకం నాగ కుమార్, తదితరులు ఉన్నారు.

పవన్ సభ వేల వేల బోయింది - వెలంపల్లి

విశాలాంధ్ర-విజయవాడ (విద్యాధరపురం/సిటీనగర్): విశాఖపట్నంలో జరిగిన పవన్ కళ్యాణ్ సభ వెలవెలబోయిందని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పశ్చిమ నియోజకవర్గంలో 39,46,51 డివిజన్లలో శుక్రవారం నాడు జరిగిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి సచివాలయంలో అమర్చిన వేదికను చేపట్టిన బిల్లిని వివరించే బోర్డును ఆవిష్కరించి సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన జండా దిమ్మెను ఆవిష్కరించారు అనంతరం స్థానిక పెద్దలతో ముఖ ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు కి జగన్ మోహన్ రెడ్డి మధ్య తేడాను వివరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ ఉన్నప్పుడే తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. జగనన్న హయాంలో కులం మతం ప్రాంతం తేడా లేకుండా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రతి పథకాల కూడా సంక్షేమ పథకాలు అందుతున్నాయి అని తెలిపారు. ప్రతిదీ అభివృద్ధి పరుస్తున్నాం అని అన్నారు. ప్రజా అభిప్రాయాన్ని తీసుకునేందుకు ప్రజల వద్దకు వెళ్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నరేంద్ర, గుడివాడ నరేంద్ర రాఘవ, మరుపిళ్ళ రాజేష్, యశోధర్, గౌస్ మొహిద్దీన్, మనోజ్ కొఠారి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కొడాలిని ఫామ్ హౌస్ కి పరిమితం చేస్తాం : జనసేన

విశాలాంధ్ర-గుడివాడ : రానున్న ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి గెలుపును ఎవరు ఆపలేరని, నానిని శాశ్వతంగా ఫామ్హౌస్కు పరిమితం చేస్తామని జనసేన నాయకులు సందు పవన్ అన్నారు. శుక్రవారం స్థానిక జనసేన కార్యాలయంలో జనసేన, టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యుడు కొత్తిపుళ్లి రూపం ఎల్లారని, ఓటమి భయంతో జోతిష్యుడి రూపంలో దర్శనమిస్తున్నాడని ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వ ప్రజాధనంతో పారిక బటన్ లేక ప్రభుత్వంగా మారిందన్నారు. గత ఐదేళ్లుగా తుఫానులు, అకాల వర్షాలతో రైతులు నష్టపోయిననే కనీసం పరామర్శించని కొడాలి నాని, ఎన్నికల ముందు మాత్రం రైతుల వద్ద వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నాడని విమర్శించారు. అంతకముందు నుండి వచ్చిన నానిని ఓడించడం సాధ్యం కాదని, జనే ఏడాది 2014లో జగన్ & మాత్యమూర్తి విజయమ్మను ఎందుకు గెలిపించలేదో తెలపాలన్నారు. మంత్రిగా రెండున్నరేళ్లలో నియోజకవర్గంలో నాని, అతని అనుచరులు చేసిన దోపిడి లెక్క కట్టలేదన్నారు. దోపిడిని ఎండగడుతున్నామన్న అక్కసుతోనే నాని ఇష్టారాజ్యంగా వాగుతున్నాడని ఆరోపించారు. తెలంగాణలో జనసేన బిజెపి కలిసి పోటీ చేస్తే ఎన్ని ఓట్లు వచ్చాయంటున్నారని, కనీసం వైసిపి అక్కడ పోటీలో కూడా లేదని ఎద్దేవా చేశారు. జగన్కు రాష్ట్రంతో కొంతకే తెలంగాణా నుండి పారిపోయి వచ్చాడని గుర్తు చేశారు. గుడివాడలో నానిని, పులివెందులలో జగన్ను ఓడించి శాశ్వతంగా ఫామ్ హౌస్కి పంపుతామని, ఓటమి భయం ఎలా ఉంటుందో రుచి చూపిస్తామని పవన్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు వెంటనే నష్టపరిహారం అందచేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : తుఫానుతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందచేయాలని కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి సంజీవరెడ్డి అన్నారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ఆయన వ్యవసాయ భూములను వరి పొలాలను గన్నవరం, కంకిపాడు, ఉయ్యూరు, పామర్రు, చల్లపల్లి అవనిగడ్డ మండలాలలోని పలు ప్రాంతాల్లో నీట మునిగిన పొలాలను పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి బటన్ నొక్కడం ఆపి రైతుల ఘోషను వినాలి జరిగిన ఆపార నష్టాన్ని అంచనా వేయాలని రూపొందించాలని వెంటనే సంబంధిత అధికారులను జిల్లా వ్యాప్తంగా నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించి రైతులకు రెండవ పంటగా వేసుకునేందుకు విత్తనాలు, ఎరువులను ఉచితంగా అందచేసి ఇన్పుట్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీతో కలిసి వచ్చే ప్రతిపక్ష పార్టీ నేతలతో, రైతులతో ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త అంబటి శ్రీరామమూర్తి, అవనిగడ్డ, మోపిదేవి, నాగాయలంక, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీరరాఘవులు, ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు తాగునీరు

విశాలాంధ్ర-అవనిగడ్డ : గురుకులంలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు మంచి ఆలోచన చేశారు. అందుకు ప్రధాన ఆచార్యులు ఎస్.టి.వి కుమార్ సూచనల మేరకు సుమారు 70 వేల రూపాయలతో గురుకుల పాఠశాల ఆవరణలో విద్యార్థుల స్నానానికి నిరంతరం నీరు అందుబాటులో ఉండేందుకు నీటి తొట్టెను నిర్మించారు. ఈ నీటి తొట్టెను శుక్రవారం ఉదయం తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు బి రాజకుమారి, గురుకుల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.టి.వి. కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ నీటితొట్టె ప్రారంభంతో విద్యార్థులకు మంచి నీరు 24 గంటలు అందుబాటులో ఉంటుందని అన్నారు.

గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల పర్యటన

విశాలాంధ్ర-మచిలీపట్నం : మీ చాంగు తుఫాను వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కృష్ణా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో పలు గ్రామాలను సందర్శించారు. మిచాంగ్ తుఫాన్ వలన ఇటీవల భారీ వర్షాలు కురిసిన సందర్భంలో బందరు మండలంలోని సుల్తానగరం, బుద్దాలపాలెం తదితర గ్రామాలలోని పంట పొలాలను సందర్శించి నష్టపోయిన రైతుల నుండి పంట నష్టం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వింత సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎకరాకు 30 వేలు ప్రభుత్వం ఆర్థిక సాయం యుద్ధ ప్రాతిపదికన అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇన్పుట్ సబ్సిడీ కూడా వెంటనే అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ మతీన్, నల్లబోలు కుమారి, చంద్రశేఖర్, చిలుకోటి ప్రసాద్, అమ్మాజీ, శామ్యూల్, గణేష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘ అధ్యక్షునిగా 'బసవయ్య'

విశాలాంధ్ర-పమిడిముక్కల: మేడూరు లో మహాలక్ష్మి హరిజన మత్స్య సహకార సంఘ అధ్యక్షులు గా చీలి బసవయ్య ఎన్నికైనట్లు జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం రాత్రి వాదోపవాదాలు మధ్య సంఘంలో సభ్యత్వానికి వయస్సు 45 ఏళ్ల లోపు ఉండాలని ఆత పద్ధతులు వేయటం రావాలని శ్రీనివాస రావు తెలిపారు. అత్యధిక చెరువులు విస్తీర్ణం కలిగిన కపిలేశ్వరపురం, కృష్ణాపురం గ్రామ వారికి ఇంత వరకు సంఘం లో సభ్యత్వం ఇవ్వలేదు, ప్రస్తుతం సంఘం లో తొమ్మిది మంది మాత్రమే ఉండగా వారితోనే ఏకపక్షంగా పాలకవర్గం ఏర్పాటు చేయటం తగదని కపిలేశ్వరపురానికి చెందిన వేల్పూరు మధు తదితరులు అభ్యంతరం చెప్పారు. ఎన్నికల అధికారిగా వచ్చిన వెంకటేశ్వరరెడ్డి తమ అభ్యంతరం తుంగలో తొక్కి ఎన్నికల ప్రక్రియ కొనసాగిస్తున్నారంటూ కలెక్టర్ కి ఫిర్యాదు చేయటంతో, ఆయన ఆదేశాలతో జె.డి.శ్రీనివాసరావు మేడూరు వచ్చి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ఇరువర్గాల వారిని సంప్రదించి తాత్కాలిక పాలకవర్గం ఏర్పాటుకు కృషి చేశారు. మేడూరు సంఘానికి అధ్యక్షులుగా చీలి బసవయ్య, ఉపాధ్యక్షులుగా రెడ్డెల రెడ్డి బాబు కార్యదర్శి గా కొండబోలి అనిల్ బాబు తో పాటు తొమ్మిది మంది డైరెక్టర్లు గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడూరు సర్పంచ్ జి.సర్వ లత కృష్ణాపురం సర్పంచ్ బుజునమ్మ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియ లో ఉద్రిక్తత ఏర్పడటంతో పమిడిముక్కల సి.ఐ.కిషోర్ బాబు ఎస్ఐ కిషోర్ కుమార్ శాంతి భద్రతలు పర్యవేక్షించారు.

సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే : వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : నియోజకవర్గంలో రైతులు సర్వం మునిగి ఇబ్బందుల్లో ఉంటే ఏమి పట్టనట్లు వ్యవహరించే ఎమ్మెల్యే గుడివాడకు ఉండటం దౌర్భాగ్యమని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వెనిగండ్ల రాము ఆరోపించారు. శుక్రవారం నియోజకవర్గంలో వరిపొలాలను రాము పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ఎమ్మెల్యేలంతా రాచరికంలో ఉన్న రాజుల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చేతులెత్తి దండం పెడుతున్న రాజకీయాలు మాని, రైతుల కష్టాలు పట్టించుకోవాలని కోరారు. యూట్యూబ్ ఛానెళ్లు, సోషల్ మీడియా పేర్ల కోసం కొడాలి నాని మాట్లాడే మాటలను పట్టించుకోవలసిన అవసరం లేదన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలలో తిరిగితే రైతులు ఎంత వేదనలో ఉన్నారో తెలుస్తుందన్నారు. స్వప్రయోజనాల కోసం ఆదేశాలు అంటే ఏమిటో తెలపాలన్నారు. నష్టపరిహారం ఎప్పుడు చెల్లిస్తారో, తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారో, ధాన్యం కొనుగోలుకు లారీలు ఎప్పుడు పంపిస్తారో తెలపాలన్నారు. మంచి, మర్యాదలను పెంచేసుకున్న పాలు గట్ల పైకి వెళ్లి రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయన్నారు. పంట మునిగి రైతులు కష్టాల్లో ఉంటే, సిగ్గులేని ఎమ్మెల్యే రాజకీయ ప్రసంగాలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే పదవి లేకపోతే నాని బతకలేడని, ప్రజల సమస్యలపై మాట్లాడమంటే గుడివాడలో నేనే గెలుస్తా అంటూ పిచ్చిరేలను హాస్యాస్పదంగా ఉందన్నారు. తానే రాజునని, ఇది తన అడ్డా అంటూ లాంటి నోటి కువ్వ మానుకోవాలని వెనిగండ్ల హితవు పలికారు.

అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరం

విశాలాంధ్ర-అవనిగడ్డ : అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మిచాంగ్ తుఫాన్ ప్రభావం 5 రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలు దివిసీమ వ్యాప్తంగా చేతికి అందివచ్చిన వరి పంట పొలాలు అన్నీ పూర్తి స్థాయిలో మునిగిపోయాయి. వర్షం తగ్గి 4 రోజులు కావస్తున్న పంట పొలాల్లోని నీరు మాత్రం బయటికి పోయే మార్గం లేక రైతులు పదరానిపాట్లు పడుతున్నారు. పంట సమయంలో పంట కాలువ ద్వారా సాగునీరు పుష్కలంగా రాకపోవడంతో చమురు యంత్రాలను ఆశ్రయించిన రైతులు నేడు పంట పొలాల్లోని నీరు బయటకు పోయేందుకు కూడా చమురు యంత్రాలను ఆశ్రయించి మురుగు బయటకు పోగొట్టేందుకు పడరాని ఇబ్బందులు పడుతూ మురుగు నీటిని మళ్లిస్తున్నారు. 4 రోజులుగా రాత్రి పగలు చలిని సైతం లెక్కచేయకుండా చేతికి అందివచ్చిన పంటను కాపాడుకునేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. కొద్ది మేర మెరకలో ఉన్న పంట పొలాల్లోని నీరు బయటికి పోగా వాటిని కోసేందుకు రైతులు సమాయత్తం కాగా ఎకరానికి 6 నుండి 8 వేల రూపాయల వరకు కూలీలు డిమాండ్ చేస్తున్నారు. ఇన్ని ఇబ్బందులు పడి రైతులు పంటను చేతికందించుకునేందుకు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ప్రైవేటు వ్యాపారస్తులు ముందుకు రావడం లేదని రైతు భరోసా కేంద్రాల్లో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో రైతుల వద్ద నుండి ఎక్కువ కేజీలు తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు.

ఎకరాకు రూ.20వేలు నష్టపరిహారం ఇవ్వాలి : బూరగడ్డ

విశాలాంధ్ర-గుడివాడ : చేతికి వచ్చిన పంట తుఫాను కారణంగా రైతులు కోల్పోయారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయం కింద ఎకరాకి రూ.20వేలు అందించాలని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం గుడివాడ మండలంలోని మోటూరు, దొండపాడు గ్రామాలలో తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆయన పరామర్శించారు. మోటూరు గ్రామంలోని ఆర్బికె కేంద్రానికి వెళ్లి వ్యవసాయ అధికారితో మాట్లాడి రైతులకు వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇంటూరి గణేంద్ర, పట్ట రవి కిరణ్, శంకరాయి జనార్ధన్ రావు, కొడమల గంగాధరరావు, కాటూరి చంటి, కటారి ప్రసాద్, నవీన్, ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.